MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS(MEPMA)
Municipal Administration & Urban Development, AP
Sahasra Building, 2nd Floor, Gorantla, Guntur – 522 034.

## BRIEF REPORT ON LAUNCHING OF MASKS DISTRIBUTION AND HANDING OVER MASKS TO COLLECTORS, COMMISSIONERS







**Hon'ble Chief Minister Sri YS Jaganmohan Reddy launched masks Distribution program at CM Camp office.**



**Chief Secrerary Smt. NilamSawhney, Special Chief Secretary, Health Medical & Family Welfare Dr KS Jawahar Reddy participated in this session**



DGP Sri GautamSawang



Sri GandhamChandrudu, Anantapuram Collector



Sri J. Nivas, Srikakulam Collector



Sri P. Bhaskar, Prakasam Collector



Covid special officer Kanthilal Dande, Dist collector & JC



Sri I. Samuel Anand Kumar, Guntur Collector



VMC Commissioner



Srikakulam Commissioner



Prakasam Commissioner



Guntakal Commissioner




Kadapa Commissioner



Machilipatnam Commissioner



Kurnool Commissioner



Pitapuram Commissioner



Amudalavalasa Commissioner



PeddapuramCommissioner



Pulivendula Commissioner



Rajahmundry Commissioner



Yeleswaram Commissioner



Chirala Commissioner




Nellore Commissioner





Pamidi Commissioner Samarlakota Commissioner

## **Newspaper Clippings**



# రోజూ 17,500 పరీక్షలు

కరోనా నియంత్రణ చర్యలపై విష ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలి

సర్వేలో గుర్తించిన 32 వేల మందికి త్వరగా పరీక్షలు పూర్తి చేయాలి

ఆస్పత్రుల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై మరింత దృష్టి పెట్టాలి

దీనిపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కోవిడ్–19 పరీక్షలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, వారం పది రోజుల్లోనే రోజుకు 17,500 పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీఎం వైఎస్ జగన్‌కు వివరించారు. సీఎం ఆదేశాల మేరకు కరోనా పరీక్షలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించినట్లు తెలిపారు. శనివారం ఒక్కరోజే 5,508 పరీక్షలు నిర్వహించామన్నారు. కోవిడ్–19 నియంత్రణ చర్యలపై సీఎం ఆదివారం తన నివాసంలో ఉన్నత స్థాయి సమీక్ష జరిపారు.

- వివరాలు 2లో

స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన మాస్కులతో సీఎం వైఎస్ జగన్, వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, సీఎస్ నీలం సాహ్నీ, డీజీపీ గౌతం సవాంగ్ తదితరులు

### వారందరికీ బీమా రక్షణ..

వలంటీర్లు, ఆశా వర్కర్లు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులు ఇలా వైరస్‌పై పోరాటంలో ముందు వరుసలో ఉన్నవారందరికి కరోనా బీమా రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వారికి భరోసా ఇవ్వడంతోపాటు ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ యుద్ధంలో వారంతా వెలకట్టలేని సేవలందిస్తున్నారని, కోవిడ్-19 నియంత్రణలో వారి పాత్ర ప్రశంసనీయమని సీఎం పేర్కొన్నారు.

### ముమ్మరంగా మాస్కుల తయారీ

స్వయం సహాయక మహిళలకు తయారీ పనులు

మహిళలకు రోజుకు రూ.500కిపైనే ఆదాయం

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనతో మహిళలకు ఉపాధి
- విపత్తు వేళ ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- తొలుత రెడ్ జోన్‌లలోని ప్రజలకు మాస్కుల పంపిణీ
- మాస్కుల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేసిన అధికారులు

3లో

సాక్షి SAKSHI TELUGU DAILY Mon, 20 April 2020
https://epaper.sakshi.com/c/51116789

# ముమ్మరంగా మాస్కుల తయారీ

## స్వయం సహాయక మహిళలకు తయారీ పనులు

- మహిళలకు రోజుకు రూ.500కిపైనే ఆదాయం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనతో మహిళలకు ఉపాధి

సాక్షి, అమరావతి

కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు విపత్తు కాలంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధినిస్తోంది. కరోనా కట్టడికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మూడు మాస్కుల చొప్పున 16 కోట్ల మాస్కులను ప్రజలందరికీ పంపిణీ చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి జగన్ వీటి తయారీ పనులను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఆదేశించారు. దీనివల్ల విపత్కర పరిస్థితుల్లోనూ మహిళలు తమ కుటుంబాలను పోషించుకునే అవకాశం కలిగింది.

### మాస్కులను పరిశీలించిన సీఎం

స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన మాస్కులను ముఖ్యమంత్రి జగన్ ఆదివారం తన నివాసంలో పరిశీలించారు. మెప్మా అధికారులు వీటిని సీఎంకు అందజేశారు. తొలుత రెడ్ జోన్లకు మాస్కులు పంపిణీ చేస్తున్నామని, త్వరలో మిగతా ప్రాంతాలకు కూడా అందచేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, మెప్మా మిషన్ డైరెక్టర్ నవీన్‌కుమార్, అడిషనల్ డైరెక్టర్ శివపార్వతి పాల్గొన్నారు.

- ✔ మాస్కుల తయారీని కాంట్రాక్టర్లకు కాకుండా నేరుగా స్వయం సహాయక సంఘాల్లోని అక్క చెల్లెమ్మలకు అప్పగించాలని అధికారులను సీఎం ఆదేశించారు. దీనికి అవసరమైన క్లాత్‌ను ఆప్కో నుంచి సేకరించాలని నిర్ణయించారు.
- ✔ మొత్తం 16 కోట్ల మాస్కుల తయారీకి 1.50 కోట్ల మీటర్లకుపైగా క్లాత్ అవసరం కాగా ఇప్పటికే 20 లక్షలకు పైగా మీటర్ల క్లాత్‌ను ఆప్కో నుంచి సేకరించారు. మిగతా క్లాత్ త్వరలోనే అందనుంది.
- ✔ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 40 వేల మంది దర్జీలను గుర్తించి యుద్ధప్రాతిపదికన మాస్కుల తయారీ చేపట్టారు.
- ✔ ఒక్కో మాస్కు తయారీకి రూ.3.50 చొప్పున రోజుకు సుమారు రూ.500కిపైగా ప్రతి మహిళకూ ఆదాయం లభించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.
- ✔ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నాటికి 7,28,201 మాస్కులు తయారు చేసి పంపిణీ కోసం తరలిస్తున్నారు. వచ్చే నాలుగైదు రోజుల్లో రోజుకు 30 లక్షల చొప్పున మాస్కుల తయారీకి సన్నద్ధమవుతున్నారు. మాస్కుల తయారీ, పంపిణీపై రియల్ టైం డేటాను ఆన్‌లైన్‌లో ఉంచారు



మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారు చేసిన మాస్కును పరిశీలిస్తున్న సీఎం

సాక్షి Mon, 20 April 2020
https://epaper.sakshi.com/c/51116947

ఈనాడు
epaper.eenadu.net

# పంపిణీకి సిద్ధమైన మాస్కులు

ఈనాడు, ఈనాడు డిజిటల్, అమరావతి: కరోనా వ్యాప్తి నియంత్రణ చర్యల్లో భాగంగా ఇంటింటికీ పంపిణీ చేసేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన మాస్కులను ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. మెప్మా అధికారులు వీటిని సీఎంకు అందజేశారు. ప్రతి ఒక్కరికీ మూడేసి చొప్పున పంపిణీ చేసేందుకు మొత్తం 16 కోట్ల మాస్కులు అవసరం కాగా.. ఆదివారం మధ్యాహ్నం వరకూ 7,28,201 మాస్కులు సిద్ధం చేసి రెడ్‌జోన్లలో పంపిణీకి తరలించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. నాలుగైదు రోజుల్లో రోజుకు 30 లక్షల చొప్పున సిద్ధం చేస్తామన్నారు. వీటి తయారీ, పంపిణీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. 'మాస్కుల తయారీని కాంట్రాక్టర్లకు కాకుండా స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించాం. 16 కోట్ల మాస్కుల తయారీకి 1.50 కోట్ల మీటర్లకు పైగా వస్త్రం అవసరం. ఇప్పటికే దాదాపు 20 లక్షల మీటర్ల వస్త్రాన్ని ఆప్కో నుంచి సేకరించాం. మిగిలినది త్వరలోనే అందనుంది. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 40 వేల మంది దర్జీలతో యుద్ధప్రాతిపదికన పని చేయిస్తున్నాం. ఒక్కో మాస్కుకు దాదాపు రూ.3.50 చొప్పున ప్రతి మహిళకూ రోజుకు రూ.500కు పైగా ఆదాయం లభించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించాం' అని అధికారులు సీఎంకు వివరించారు. మాస్కుల పంపిణీని సోమవారం నుంచి వాలంటీర్ల ద్వారా చేపటనున్నారు. వీటిని ఇంటి వద్దే



స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన మాస్కులను మెప్మా అధికారుల నుంచి అందుకుంటున్న ముఖ్యమంత్రి జగన్, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, సీఎస్ నీలం సాహ్ని. చిత్రంలో డీజీపీ గౌతమ్ సవాంగ్

### సీఎం జగన్‌కు ప్రధాని మోదీ ఫోన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఫోన్ చేశారు. కరోనా నియంత్రణకు రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న వ్యూహాలను ప్రధానికి సీఎం వివరించారు. రాష్ట్రంలో కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకుంటున్నామని చెప్పారు. నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచామని ప్రధాని దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

## వాలంటీర్లు, ఆశా వర్కర్లకూ కరోనా బీమా

(మొదటి పేజీ తరువాయి)

పాజిటివ్ కేసులు అధికంగా ఉన్న కర్నూలు, గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. తాడేపల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి ఆదివారం కరోనా నియంత్రణపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని సూచించారు. [illegible] పరీక్షిస్తామని అధికారులు వివరించగా, కుటుంబ సర్వేలో గుర్తించిన 32 వేల మందినీ పరీక్షిస్తే ఒక అవగాహన వస్తుందని.. దీనిపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

### అత్యధిక పరీక్షల్లో రెండో స్థానం

అత్యధిక సంఖ్యలో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో [illegible] పరీక్షలు చేస్తోందని చెప్పారు. 'శనివారం ఒక్క రోజే 5,508 నమూనాలను పరీక్షించాం. అందుబాటులో ఉన్న ర్యాపిడ్ టెస్ట్ కిట్లను వినియోగించకుండానే ఈ స్థాయికి చేరుకున్నాం. మూడు నాలుగు రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. వారం, పది రోజుల్లో రోజుకు 17,500 పరీక్షలు చేయగలం. ర్యాపిడ్ కిట్ల వినియోగాన్ని రెండు రోజుల్లో [illegible]

Date : 20/04/2020 EditionName : ANDHRA PRADESH PageNo : 02

# *Masks in red zones first*

**Chief Minister YS Jagan Mohan Reddy lauded the Women's Self-Help Groups for making masks for distributing them to the people of the State**



**SHG WOMEN TO GET ₹3.50 PER MASK**

₹500 income for a SHG women per day

7.28 L masks manufactured by 3 pm on Sunday

30 L **masks to be manufactured in the next 4-5 days**

Masks to be distributed in red zones initially

16 crore the number of masks government intends to distribute

3 masks per individual

40,000 WOMEN TAILORS FROM SHGs ROPED IN TO STITCH MASKS

**1.50 crore** metres of cloth needed to make 16 crore masks

**20 lakh** metres of cloth procured from APCO till now

THE NEW INDIAN EXPRESS Mon, 20 April 2020 https://epaper.newindianexpress.co

3:16

THE HINDU e-Paper

Font Inc

# 'Test all those identified in door-to-door survey'

Provide insurance cover to all frontline staff, CM tells officials

STAFF REPORTER
VIJAYAWADA

Chief Minister Y.S. Jagan Mohan Reddy has asked officials to focus their attention on the 32,000 people who have been identified in the door-to-door survey and conduct COVID-19 tests on them.

Kurnool, Guntur, Krishna and Nellore districts needed special attention, Mr. Jagan Mohan Reddy said at a review meeting on Sunday.

The CM further asked the officials to initiate steps to provide insurance to the ward / village volunteers, ASHA and sanitary workers.

COVID-19

"All the frontline employees should have insurance coverage," he added.

Stressing the need for maintaining cleanliness in the hospitals, Mr. Jagan asked the officials to conduct a special drive once in two days to keep them tidy. The CM used a mask made by DWCRA groups under the supervision of the Mission for Elimination of Poverty in Municipal Areas.

**Distribution of masks**

The officials told the CM that they were distributing three masks per person in the red zones on priority basis. They also informed him that 539 tests per million had been conducted without using the rapid kits.

The State stood second in the country after Rajasthan in COVID-19 tests performed. "The number of tests will rise in the next few days. Arrangements have been made to conduct 17,500 tests per day," officials said.



**Safety message:** Chief Minister Y.S. Jagan Mohan Reddy wearing a mask made by women of DWCRA groups, during a review meeting on COVID-19 on Sunday.

© 2017 All Rights Reserved. Powered by **Summit** exclusively for The Hindu

**Mask to protect**



Chief Minister Y.S. Jagan Mohan Reddy releases masks prepared by the MEPMA at the camp office on Sunday. Chief Secretary Nilam Sawhney and other officials also seen.

Deccon Cronicle

# 30 lakh masks to be distributed in Krishna district

**Vijayawada:** The district administration is all set to distribute 30 lakh masks in the urban areas in the district with three masks for each person. The district administration has procured 2.76,400 metres of cloth from APCO out of which 1.94 lakh metres was given to MEPMA and 64,929 metres to DRDA for making masks.

MEPMA set up 26 manufacturing units with 2,765 sewing machines in all the towns including the Vijayawada Municipal Corporation. Likewise, the DRDA is making masks in six clusters using 1,200 sewing machines. So far, 1.05 lakh masks were ready for distribution.



MEPMA project director Prakasa Rao handing over masks to District Collector A Md Imtiaz at the collector's camp office in Vijayawada on Tuesday. Covid-19 district special officer Siddhartha Jain is also seen

District Collector A Md Imtiaz instructed the officials to distribute 73,060 masks in the red zone areas of Vidyadharauram in Vijayawada, Machilipatnam, Nuzvid, Jaggayyapet and other towns in the district immediately. The officials were also told to distribute masks to the fish traders and buyers at the fish market in Vijayawada city. He said that the maximum number of masks should be distributed in Vijayawada city.

District Covid-19 special officer Siddhartha Jain and MEPMA PD Dr Prakasa Rao also addressed the officials.

THE HANS INDIA Wed, 22 April 2020
https://epaper.thehansindia.com/c/51182609

# తూర్పులో పట్టణ ప్రజలకు 42 లక్షల మాస్కులు అవసరం

కలెక్టర్ డి మురళీధర్‌రెడ్డి



కాకినాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్త

తూర్పుగోదావరి జిల్లాలో పట్టణ ప్రాంతాల ప్రనజలకు 42 లక్షల మాస్కులు అవసరం ఉందని కలె క్టర్ డి మురళీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్‌లో కలెక్టర్,కోవిడ్ ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే ,జెసి లక్ష్మీశ, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని సిబ్బందికి మాస్కులు అందించారు. సుమారు 13లక్షలు 50 వేలు పట్టణ ప్రాంతాల జనాభాకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మున్సి పాలిటీలైన,సామర్లకోట,పిఠాపురం, మండపేట,రామచంద్రపురం, తుని, అమలాపురం,కార్పోరేషన్‌ల అయిన కాకినాడ,రాజమహేంద్రవరం,కు ,నగర పంచాయితీలు గొల్లప్రోలు, ముమ్మిడివరం, ఏలేశ్వరం,లో పంపినీ కొరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి గాను కావలసిన 81 వేల మీటర్లు నల్ల క్లాత్‌ను అప్కో సరఫరా చేసిందని,ఒక్కక్క మీటరుకు 10 మాస్కులు తయారు చేయడం జరుగుతుందన్నారు. మూడు వేల మంది స్వయం సహాయక గ్రూపుల వారి చేత తయారు చేయించి మిగిలిన మాస్కులు త్వరలో అందజేస్తామన్నారు.

వార్త Tue, 21 April 2020
https://epaper.vaartha.com/c/51188936

# మాస్కుల ప్రారంభించిన సీఎం జగన్



**అమరావతి, ఆంధ్రప్రభ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనతో కరోనా వైరస్ నుంచి ప్రజలను రక్షించే చర్యలు బలోపేతం అవుతుండటంతోపాటు విపత్తు కాలంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధినిస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మూడు మాస్కులు చొప్పున 16 కోట్ల మాస్కులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం కారణంగా విపత్కర పరిస్థితుల్లోనూ మహిళలు తమ కుటుంబాలను పోషించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన మాస్కులను ఆదివారం క్యాంపు కార్యాలయంలో సీఎం ప్రారంభించారు. మహిళలు తయారుచేసిన మాస్కులను మెప్మా అధికారులుసీఎంకుఅందజేశారు. కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికీ మూడు చొప్పును మాస్కులు పంపిణీ చేయాలని సీఎం నిర్ణయించారు. వైరస్ వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంగా ఈ మాస్కులు ఇవ్వాలని సీఎం నిశ్చయించారు.

మాస్కుల తయారీని కాంట్రాక్టర్లకు అప్పగించకుండా నేరుగా స్వయం సహాయ సంఘాల్లోని అక్కాచెల్లెమ్మలకు అప్పగించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అవసరమైన క్లాత్‌ను ఆప్కో నుంచి సేకరించాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం 16 కోట్ల మాస్కులు తయారుచేయడానికి 1 కోటి 50 లక్షల మీటర్లకుపైగా క్లాత్ అవసరం అవుతోంది. ఇప్పటికే 20 లక్షలకు పైగా మీటర్ల క్లాత్‌ను ఆప్కో నుంచి తీసుకున్నారు. మిగతా క్లాత్ త్వరలోనే అందబోతోంది. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 40 వేల మంది టైలర్లను గుర్తించారు. యుద్ధప్రాతిపదికన వారితో పనిచేయిస్తున్నారు. ఒక్కో మాస్కుకు దాదాపు రూ.3.50 చొప్పును సుమారు రూ.500లపైనే ప్రతి మహిళలకు ఆదాయం లభించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నాటికి 7,28,201 మాస్కులు తయారుచేయగా వీటిని పంపిణీ కోసం తరలిస్తున్నారు. వచ్చే 4-5 రోజుల్లో రోజుకు 30 లక్షల చొప్పున మాస్కులు తయారీకోసం సన్నద్ధమవుతు న్నారు. మాస్కుల తయారీ, పంపిణీలపై వివరాలతో కూడా రియల్‌టైం డేటాను ఆన్‌లైన్‌లో పెడుతున్నారు. ఈకార్యక్రమంలో సీఎస్ నీలం సాహ్ని, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, మెప్మా మిషన్‌డైరెక్టర్‌నవీన్‌కుమార్, అడిషనల్ డైరెక్టర్ శివపార్వతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Mon, 20 April 2020
https://epaper.prabhanews.com/c/




**అనంత మెప్మా వారిచే ఆరు లక్షల మాస్కులు తయారీ**

అనంతపురం మెప్మా సంస్థ మహిళా సంఘ సభ్యుల ద్వారా ఆరు లక్షల ఆప్కో వస్త్రాలతో తయారుచేసిన మాస్కులు జిల్లా కలెక్టర్ ద్వారా మెప్మా పీడీ విజయలక్ష్మి ఆవిష్కరింపజేశారు. మెప్మా ద్వారా 30 లక్షల మాస్కులు తయారు చేస్తున్నామని అందులో సిద్ధంగా ఉన్న ఆరు లక్షల మాస్కులు మున్సిపల్ కమిషనర్లకు పంపిణీ చేస్తామన్నారు. ఆ మాస్కులను రెడ్ జోన్లలో నివసిస్తున్న ప్రజలకు ఒక్కొక్కరికి మూడు చొప్పున అందజేయనున్నారు.

## ఒక్కొక్కరికి మూడు మాస్కులు

- పంపిణీ ప్రారంభించిన కలెక్టర్



**మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన మాస్కులను పరిశీలిస్తున్న కలెక్టర్**

**ఒంగోలు అర్బన్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికీ మూడు మాస్కులు పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన మాస్కులను సోమవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించి, పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. ఒంగోలు నగరంలో పంపిణీ చేసేందుకు ఇప్పటికే 60 వేల మాస్కులు సిద్ధం చేశారు. సోమవారం రెడ్ జోన్ పరిధిలో ప్రజలకు మాస్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ షన్మోహన్, మెప్మా పీడీ కృపారావు, నగరపాలక సంస్థ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఎలీషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ మూడు మాస్కులు : జిల్లా కలెక్టర్



**కాకినాడ కార్పొరేషన్, ప్రభన్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కుటుంబంలో ప్రతి ఒక్కరికీ మూడు మాస్కులు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలక్టర్ డి. మురళీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆనందభారతి మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జిల్లా కలక్టర్ పట్టణాల పరిధిలో పంపిణీ నిమిత్తం మాస్క్ లను విడుదల చేశారు. ఈ మాస్కులు కోవిడ్ 19 ప్రత్యేకాధికారి కాంతిలాల్ దండే, జాయింట్ కలక్టర్ లక్ష్మీషా, ఎమ్మెల్యే డి చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ అడిషనల్ కమీషనర్ మరియు మెప్మా పెడి సిహెచ్. నాగనర్సింహారావు మాట్లాడుతూ నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలలో వీటి పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దీనికి కావల్సిన 81 వేల మీటర్ల నల్ల క్లాత్‌ను ఆప్కో సరఫరా చేసిందన్నారు. 42లక్షల మాస్కులు అవసరం కాగా ఇప్పటి వరకు రెండు లక్షల మాస్కులు సిద్ధమయ్యాన్నారు.

ఆంధ్రప్రభ Wed, 22 April 2020
https://epaper.prabhanews.com/c/51188747